సాక్షి తిరుపతి

ఆదివారం । 3 । మార్చి । 2024



దూసుకొచ్చిన లారీ

పెళ్లకూరు మండలంలోని చవటకండ్రిగ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. - IIలో



ముత్యపు పందిరిపై..

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లు ముత్యపు పందిరిపై విహరిస్తూ కనువిందు చేశారు. - IIలో



14న పెన్షనర్స్ రాష్ట్ర సభ

విజయవాడలో ఈనెల 14న రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నట్టు జిల్లా అధికారులు పేర్కొన్నారు. - IIలో

న్యూస్‌రీల్

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

తిరుపతి అర్బన్: భూముల మూడో విడత రీసర్వేతోపాటు జగనన్న లేఅవుట్లలో ఇచ్చిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ సిబ్బందిని ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్.జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్, ఫ్రీ హోల్డ్ ఆఫ్ అసైన్డ్ భూములు, పేదలందరికీ ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్వే పూర్తయిన మొదటి, రెండవ విడతకు సంబంధించి భూహక్కు పత్రాలు పంపిణీ, సరిహద్దురాళ్ల ఏర్పాటు తదితర అంశాలు వందశాతం పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

ముగిసిన సాహస యాత్ర



యాత్ర ముగించుకుని ఎన్‌సీసీ నగర్‌కు చేరుకున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

తిరుపతి సిటీ: తిరుపతి ఎన్‌సీసీ రెజిమెంట్ ఆధ్వర్యంలో గత నెల 25న ప్రారంభమైన గుర్రపు స్వారీ సాహస యాత్ర శనివారం ముగిసింది. స్థానిక ఎన్‌సీసీ నగర్ నుంచి సుమారు 210 కి.మీ మేర కొనసాగిన ఈ యాత్రలో 30 మంది ఎన్‌సీసీ క్యాడెట్‌లు, 8మంది ఇండియన్ ఆర్మీ సిబ్బంది, 10 మంది పౌర సిబ్బంది, 7 గుర్రాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎన్‌సీసీ నగర్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ సీఎండీ వీఎం రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గుర్రపు సాహస యాత్ర ప్రధాన లక్ష్యం ఎన్‌సీసీపై ప్రజలలో, విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ సమాజసేవ చేయడమేనని తెలిపారు. ఇందులో భాగంగా చాలా ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించినట్టు వెల్లడించారు. తిరుపతి ఎన్‌సీసీ కమాండర్ యోగేష్ దుగ్రకోటి, అధికారులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

675 మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షలు శనివారం సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2తో ప్రారంభమయ్యాయి. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 87 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు జనరల్‌లో 27,169, ఒకేషనల్‌లో 1,123 మంది మొత్తం 28,292 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా.. 675 మంది గైర్హాజరైనట్టు ఆర్‌ఐఓ జీవీ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లిష్ పేపర్-1 ఉంటుందన్నారు.

నేడు పల్స్‌పోలియో



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల పిల్లలకు వందశాతం పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఉదయం 6 నుంచే బూత్ స్థాయిలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం కావాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు జిల్లాలో 1,902 బూత్ కేంద్రాల ద్వారా 2,53,282 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్టు వెల్లడించారు. ఇందులో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్లలోనూ పోలియో చుక్కలు వేస్తారన్నారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, డీపీఎంఓ శ్రీనివాసరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారిణి సుశీలాదేవి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



సిద్ధం సభ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

సంసిద్ధం

సిద్ధం సభలతో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తోంది. కనీవిని రీతిలో సభలు నిర్వహిస్తూ రికార్డులు బద్దలు కొడుతోంది. ఉప్పొంగుతున్న జనసునామీతో చరిత్ర తిరగ రాస్తోంది. ఇప్పటికే విశాఖ తీరం నుంచి ప్రారంభమైన సిద్ధం సభలు ఈనెల 10న ప్రకాశం జిల్లా మేదరమెట్ల సమీపంలో నిర్వహించేందుకు సన్నద్ధమైంది. గత సభలన్నింటినీ తలదన్నేలా నిర్వహించాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ మేరకు నేతలు సిద్ధం సన్నాహాలపై సమావేశమయ్యారు. ఏర్పాట్లపై సమీక్షించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

- ఈనెల 10న మేదరమెట్లలో సిద్ధం సభ
- పోస్టర్ ఆవిష్కరించిన నేతలు
- సమన్వయకర్తలతో విజయసాయిరెడ్డి భేటీ

ఒంగోలు: జిల్లాలోని మేదరమెట్ల సమీపంలో ఈనెల 10వ తేదీన సిద్ధం సభ నిర్వహించేందుకు నేతలు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు శనివారం సిద్ధం సభ పోస్టర్ ఆవిష్కరణ, సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఒంగోలులోని స్థానిక వీకేబీ రెస్టారెంట్ కాన్ఫరెన్స్‌హాలులో జరిగిన సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, గుంటూరు, బాపట్ల జిల్లాల కో-ఆర్డినేటర్ వీ.విజయసాయిరెడ్డి, రీజినల్ కో-ఆర్డినేటర్, ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితోపాటు గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంఎల్‌సీలు హాజరయ్యారు. ముందుగా ఎంపీలు, ఎంఎల్‌సీలు, ఎంఎల్‌ఏలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు, సమన్వయకర్తలతో విజయసాయిరెడ్డి భేటీ అయ్యారు. కార్యక్రమ ఏర్పాట్లపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మేరుగు నాగార్జున, భారీ నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు, వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్ రావు, మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎంఎల్‌సీలు పోతుల సునీత, తలశిల రఘురాం, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, కుందురు నాగార్జున రెడ్డి, అన్నా రాంబాబు, మేకపాటి విక్రమ్ రెడ్డి, దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్, వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, అద్దంకి ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ విభాగం ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు

తొలిపూజకు వేళాయె



కాంతులీనుతున్న శ్రీకాళహస్తి

- నేటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు
- భక్త కన్నప్పకే మొదటి పూజ
- ముస్తాబైన ముక్కంటి క్షేత్రం
- పకడ్బందీగా ఏర్పాట్లు
- ఆకట్టుకుంటున్న విద్యుత్ కటౌట్లు

శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తి పట్టణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం నుంచి 14 రోజుల పాటు జరగనున్న బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మొదటగా ఆదివారం సాయంత్రం భక్తాగ్రేసుడైన కన్నప్ప ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ జరగనుంది. ఈ మేరకు భక్తకన్నప్ప కొండపై ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక నెల రోజుల ముందు నుంచే శ్రీకాళహస్తీశ్వరాలయంతోపాటు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టారు. విద్యుద్దీపాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



భక్తకన్నప్ప ఆలయం



శోభాయమానంగా విద్యుత్ అలంకరణ

ఎన్నికల నిర్వహణకు సిద్ధం



రాజకీయపార్టీల నేతల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశ సూచించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఈఎస్‌ఎంఎస్ (ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్), సి.విజిల్ యాప్, ఈవీఎంల వినియోగంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా పోలింగ్ కేంద్రాల మార్పులు, ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు తదితరాలను వివరించారు. నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహణ కోసం చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో 61 పోలింగ్ స్థానాల మార్పు, 80 పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, ఆరు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం చీఫ్ ఎలెక్టోరల్ అధికారి కార్యాలయానికి ఆమోదం కోసం పంపినట్టు తెలిపారు. హోమ్ ఓటింగ్‌కు వయసు 85 ఏళ్లు పై బడి, పోలింగ్ కేంద్రాలకు రాలేని వారికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ పెంచలకిషోర్, ఈఆర్‌ఓలు అదితి సింగ్, కిరణ్ కుమార్, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, చంద్రముని, కోదండ రామిరెడ్డి, అదనపు ఎస్పీ రాజేంద్ర, ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, ఎస్‌ఐసీ అదనపు డీఐఓ వేంకటేశ్వర రావు, ఎస్డీసీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, నోడల్ అధికారి ప్రసాద రావు పాల్గొన్నారు.

పది పరీక్షలకు బార్ కోడింగ్ విధానం



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్

గూడూరు రూరల్: ఎలాంటి మాస్‌కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ఈ సారి పది పరీక్షలకు బార్‌కోడింగ్ విధానం అమలు చేస్తున్నట్టు డీఈఓ వీ.శేఖర్ తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం డివిజన్‌లోని చీఫ్ సూపరిడెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లకు ఒక్క రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి హాజరైన డీఈఓ మాట్లాడుతూ పది పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 162 కేంద్రాలలో 30,921 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు వెల్లడించారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు, 27,012 మంది కాగా ఒన్ ఫెయిల్డ్ విద్యార్థులు 3,909 మంది ఉన్నారన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు ఉంటాయన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా బార్ కోడింగ్ వినియోగిస్తున్నట్టు తెలిపారు. ఈ ఏడాది ఫిజికల్, బయాలజికల్ సైన్స్ రెండు పేపర్లు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ ఎగ్జామ్స్ మధ్యాహ్నం నుంచి జరుగుతాయన్నారు. గూడూరు డివిజన్‌లోని 14 మండలాలకు సంబంధించి 44 పరీక్షా కేంద్రాలు, 88 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటు అధికారులు, 16 మంది అడిషనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఏడుగురు సీ సెంటర్ కస్టోడియన్లు, ఆరుగురు ఫ్లెయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థులు 15 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష పరిశీలకులు రమేష్, ఏఎంఓ శివకుమార్, ఎంఈఓలు సనత్‌కుమార్, కాంచన పాల్గొన్నారు.

విజయమే లక్ష్యం



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పక్కన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

'వైఎస్సార్‌సీపీ ఒక కుటుంబం లాంటిది. చిన్నచిన్న విభేదాలు సహజం. వాటన్నింటినీ పక్కన పెడదాం. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధిద్దాం. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం. అందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలి. ఏవైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ముందుకెళ్దాం' అని సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యకర్తలు, నేతలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు.

వైఎస్సార్‌సీపీ కుటుంబం లాంటిది

- విభేదాలు వీడి సమన్వయంతో పనిచేద్దాం
- కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తాం
- ఎన్నికల్లో భారీ మెజారిటీయే ధ్యేయంగా పనిచేద్దాం
- కార్యకర్తల సమావేశంలో మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి

సూళ్లూరుపేట రూరల్: 'సూళ్లూరుపేట నియోజవర్గానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని మరింత బలోపేతనం చేసి గతంకంటే భారీ మెజారిటీ సాధించే విధంగా అందరూ పనిచేయాలి' అని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని టీవీఆర్‌ఆర్ కల్యాణ మండపంలో జరిగిన నియోజవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతంచేయాలని పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట నియోజవర్గంలో గతం కంటే భారీ మెజారిటీ సాధించే విధంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబం లాంటిదని, కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు ఉంటాయని తెలిపారు. వాటన్నింటినీ పక్కన పెట్టి ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలన్నారు. సమష్టిగా కలిసి అందరూ కలిసికట్టుగా ఉండి మళ్లీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అదే విధంగా కిలివేటి సంజీవయ్యను కూడా గెలిపించి ఎమ్మెల్యే చేయాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. ఎంటువంటి ఇబ్బందులు ఉన్నా తాను నిరంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, సొదర భావంతో అందరినీ కలుపుకుని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముందుకు సాగుతారని చెప్పారు. మనమంతా సీఎం జగనన్న ఆధ్వర్యంలో పనిచేస్తున్నామని, మన పార్టీని మనమే గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. పార్టీ పరంగా ఎవరికి ఏ సమస్య ఉన్నా తామంతా అండా ఉంటామని భారోసా ఇచ్చారు. సమావేశంలో చెంగాళమ్మ ట్రస్టుబోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కట్టా సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేసుంటే మన్నించండి

'నేను తెలిసోతెలియకో ఏదైనా తప్పు చేసుంటే నన్ను మన్నించండి. మన పార్టీని మనమే బలోపేతనం చేసుకుని మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలి. నావల్ల ఎదైన పొరబాటు జరుగుంటే క్షమించండి. జగనన్న ఎంత ముఖ్యమో పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా నాకు అంతే ముఖ్యం. అందరినీ కలుపుకుని ముందుకెళ్తా.
– కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్యే, సూళ్లూరుపేట

ఆర్టీసీ దుకాణాలకు టెండర్లు

తిరుపతి అర్బన్: జిల్లాలో ఆర్టీసీ బస్టాండ్ పరిధిలో ఖాళీగా ఉన్న 34 దుకాణాలకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్టు డీపీటీఓ చెంగల్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల్లోపు టెండర్లు వేసుకోవాలని సూచించారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 7 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 59,646 మంది స్వామివారిని దర్శించుకోగా, 21,938 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.86 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తిరుపతి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 80999 99977 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
సూళ్ళూరు పేట	రూ. 670/-	చంద్రగిరి	రూ. 880/-
గూడూరు	రూ. 670/-	శ్రీకాళహస్తి	రూ. 605/-
వెంకటగిరి	రూ. 850/-	సత్యవేడు	రూ. 605/-
తిరుపతి	రూ. 845/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

03-03-2024

WANTED
ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు కావలెను.

1. SENIOR MEDICAL OFFICER
Qualification: General Medicine MD/DNB

2. DUTY MEDICAL OFFICERS
Qualification: MBBS Emergency & Critical Care Exp.

3. NURSING STAFF
Qual: B.Sc/GNM Minimum 1-2 yrs in Casualty and ICU

4. LABTECHNICIAN
Qualification: Preferred Experienced Candidate

5. OT TECHNICIAN
Qualification: Preferred Experienced Candidate

6. RECEPTIONIST
Qualification: Preferred Experienced Candidate

7. PHARMACIST
Qualification: Preferred Experienced Candidate

Interview Dates & Time: 04.03.2024 Monday @ 8 AM

DNR MULTISPECIALITY HOSPITAL
19-8-9C, Hathiramji Colony, RC Road, Tirupati.
Contact No: 0877-2241071, 83099 15106

దూసుకొచ్చిన లారీ

- ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ
- 30 మందికి గాయాలు



పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ, బస్సు

పెళ్లకూరు: 71వ జాతీయ రహదారి మార్గంలో చవటకండ్రి గ్రామం వద్ద శనివారం ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 30 మందికి గాయాలయ్యాయి. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ కథనం.. రాపూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 55 మంది ప్రయాణికులతో తిరుపతికి వెళ్తోంది. మార్గ మధ్యంలో చవటకండ్రిగ గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న లారీ బస్సును ఎదురుగా ఢీకొట్టింది. ఈఘటనలో బస్సు డ్రైవర్, కండక్టర్‌తో సహా 30 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం గాయపడిన వారిని పెళ్లకూరుకు చెందిన చాగణం లలితమ్మ-భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు రాయసం హృషీకేశవరావు శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఎవరికీ ప్రాణహాని లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

రెండు కంటైనర్లు ఢీ

ఓజిలి: మండలంలోని జాతీయ రహదారి పెదపరియ క్రాస్‌రోడ్డు సమీపంలో శనివారం రెండు కంటైనర్ లారీలు ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు వివరాలు.. చెన్నై నుంచి నెల్లూరు వైపు కొరియర్ పెద్ద కంటైనర్ వస్తుండగా దీని వెనుకనే మరో చిన్న కంటైనర్ అదే మార్గంలో వెళ్తోంది. పెదపరియ క్రాస్‌రోడ్డు వద్ద ముందు వెళ్తున్న కంటైనర్ డ్రైవర్ షడన్ బ్రేక్ వేయడంతో వెనుకనే వస్తున్న మరో కంటైనర్ డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేక ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రకాశం జిల్లాకు చెందిన చిన్న కంటైనర్ డ్రైవర్ సూర్యనారయణ తలకు బలమైన గాయమైంది. హెడ్‌కానిస్టేబుల్ రమేష్, పీసీ సుధ, హోంగార్డ్ చిరంజీవి ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడు సూర్యనారాయణను అంబులెన్స్‌లో గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

చంద్రగిరి : యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారు చంద్రగిరిలో ఈ నెల 6వ తేదీ నుంచి 30 రోజులఉచితంగా "మహిళలకు బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి. సురేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుంచి 45 ఏళ్ల నిరుద్యోగ మహిళలు శిక్షణకు అర్హులన్నారు. కనీస విద్యాహర్హత 10వ తరగతిగా నిర్ణయించినట్లు వెల్లడించారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, రాను పోను ఒక్కసారి చార్జీ ఇవ్వనున్నట్లు వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు కూడా అందిస్తామని చెప్పారు. ఆసక్తి గల వారు ఆధార్, రేషన్ కార్డు జెరాక్స్ కాపీలు, 4 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సంస్థకి వచ్చి పేరు నమోదు చేయించుకోవవాలని కోరారు. ఇతర వివరాలకు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, 11-48 ద్వారకానగర్ (రాయల్ విక్టరీ స్కూల్ దగ్గర) కొత్తపేట , చంద్రగిరి. ఫోన్: 79896 80587, 94949 51289, 63017 17672 సంప్రదించాలని సూచించారు.

14న పెన్షనర్స్ రాష్ట్ర మహాసభ

తిరుపతి కల్చరల్ : విజయవాడలో ఈనెల 14వ తేదీన పెన్షనర్స్ రాష్ట్ర సభ నిర్వహించనున్నట్లు ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.మార్కొండరెడ్డి తెలిపారు. శనివారం తిరుపతి బాలాజీ కాలనీలోని పెన్షనర్స్ కార్యాలయంలో పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పెన్షనర్స్ సంక్షేమంతో పాటు అసోసియేషన్ చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు. పెన్షనర్స్‌కు, ఉద్యోగులకు రావాల్సిన ఐఆర్, కరువు భత్యం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోటీ పరీక్షల సమాచార పత్రిక ఆవిష్కరణ

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి వరదరాజనగర్‌లోని విశ్వం విద్యాసంస్థలో శనివారం పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ, సైనిక్, నవోదయ తదితర ప్రవేశ పరీక్షలకు సంబంధించిన సమాచార పత్రికను ఎమ్మెల్సీ ఎంపీ రామచంద్రారెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గత 33ఏళ్లుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారికి బంగారు భవిష్యత్‌ను విశ్వం విద్యాసంస్థ అందిస్తోందని కొనియాడారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ 2023 పాలిసెట్ ఫలితాల్లో తమ విద్యార్థిని ఎ.చరిత 119/120మార్కులతో మొదటి ర్యాంకు, ఏపీ ఆర్‌జేసీ ఫలితాల్లో తనూజ, భువనేశ్వర్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు, సైనిక్ ఫలితాల్లో వివిధ విభాగాలకు గాను రాష్ట్ర స్థాయిలో 3 ప్రథమ ర్యాంకులతో విశ్వం విద్యార్థుల విజయభేరి మోగించారని తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించి మరింత సమాచారానికి 86888 88802, 93999 76999 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థ అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్. తులసి, కడప కార్పొరేటర్ శ్రీదేవి పాల్గొన్నారు.

ముత్యపు పందిరిపై కోనేటిరాయుడు



ముత్యపు పందిరి వాహనంపై ఆశీనులై స్వామివారికి హారతినిస్తున్న అర్చకులు

చంద్రగిరి: కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడో అయిన శనివారం రాత్రి స్వామి, అమ్మవార్లు ముత్యపు పందిరిపై బకాసుర వధ అలంకరణలో ఆశీనులై భక్తులను కటాక్షించారు. భక్తుల కోలాటాలు, పండరి భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం రాత్రి శుద్ధి, ఏకాంతసేవలతో స్వామి వారిని విశ్రమింపజేశారు.

నమో నారసింహా

ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి వారు యోగ ముద్రలో యోగనరసింహ అవతారంలో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు స్వామి వారు దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం యోగముద్రలో సింహ వాహనంపై నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, శ్వేత డైరెక్టర్ భుమన్, ఏఈవో గోపీనాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన్ రంగాచార్యులు, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ ముని చెంగ్రాయులు, వెంకటేష్, ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో నాల్గో రోజు ఆదివారం ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాల వాహనంపై విహరిస్తూ స్వామి వారు కనువిందు చేయనున్నారు.

LAND FOR SALE
Highway Facing
Two Acres,
Tirupati Road,
Nagari
Contact:
97014 26463
70329 74908

మీ మేలు మరువలేం

- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అభినందించిన ఆదిదేవ ఫౌండేషన్ నేతలు



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ

తిరుపతి రూరల్: యుద్ధ కళలను ప్రోత్సాహించేందుకు రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యుద్ధ కళల నైపుణ్య పోటీలు విజయవంతం చేయడంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందించిన సహకారం, ఆర్థిక ప్రోత్సాహం మరువలేమని ఆదిదేవ ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ కొనియాడారు. సిలబం వరల్డ్ ఫెడరేషన్ సహకారంతో ఆదిదేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నెల 25 నుంచి తుమ్మలగుంటలో రాష్ట్ర స్థాయి కర్రసాము, కత్తిసాము, గధాయుధం, ధనుర్ విద్య పోటీలను నిర్వహించారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఈ పోటీలకు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, దాదాపు 750 మంది క్రీడాకారులకు ఉచితంగా భోజన వసతి, పోటీలను నిర్వహించేందుకు క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి పానకం ఇంద్రముని, మునిరాజనాయుడులు మోహిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం మెమెంటో అందించారు. పోటీలు విజయవంతం చేయడంలో తోడ్పాటు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ స్వామి హాథీ రాంజీ మఠం, తిరుపతి

Rc.No. B5/48/2023 Date : 02-03-2024

ప్రకటన

శ్రీ స్వామి హాథీరాంజీ మఠం, తిరుపతి నకు చెందిన ఈ దిగువ కనబరచిన 1 నుండి 4 ఐటం నెంబర్లకు 3 సంవత్సరములకు లీజు కొరకు మరియు ఐటం నెం.5 నకు తేదీ 16-03-2024 న ఉదయం 11 గం.లకు శ్రీ స్వామి హాథీరాంజీ మఠం, తిరుపతి కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును మరియు సీల్డ్ టెండర్లు తేదీ 16-03-2024న సాయంత్రం 4-00 గం.లకు తెరువబడును.

A. సీల్డ్ టెండరు - కమ్ - బహిరంగ వేలం వివరములు

క్రమ సంఖ్య	షాప్ నంబర్ మరియు వీధి పేరు	నిర్ణయించబడిన అద్దె నెల ఒకటికి	ధరావతు
1	డోర్ నెం. 148/1, కర్ణాల వీధి (210 చ. అ.)	రూ.15,000/-	రూ.1,00,000/-
2	డోర్ నెం. 1-1 -9 A, బేరి వీధి	రూ. 5,000/-	రూ.50,000/-
3	తిరుచానూరు శ్రీ సీతారామ కళ్యాణ మండపం షాపింగ్ కాంప్లెక్స్ నందు (a)గ్రౌండ్ ఫ్లోర్ షాప్ నంబర్లు :3,4,6,7 & 8	రూ.7,500/-	రూ.1,00,000/-
	(b) ఫస్ట్ ఫ్లోర్ షాప్ నంబర్లు : 4 & 7	రూ.2,500/-	రూ.50,000/-
4.	శ్రీ సీతారామ కళ్యాణ మండపం, తిరుచానూరు (వున్నది వున్నట్లుగా)	రూ.5,00,000/- ఒక సంవత్సరానికి	రూ.5,00,000/-
5	తిరుమల తిరుపతి మఠంలోని నిరుపయోగంగా వున్న ఇనుప మరియు చెక్క సామానులు (వున్నవి వున్నట్లు గా) తీసుకుపోవుట	-----	రూ.50,000/-

B. సీల్డ్ టెండర్ వివరములు

క్రమ సంఖ్య	ఐటం పేరు	చెల్లించ వలసిన ధరావత్తు రూపాయలలో
7	మఠానికి సంబంధించిన ఉప దేవాలయములను, గోశాలలను మరియు వసతి గదులను శుభ్ర పరచుట మరియు సెక్యూరిటీ కల్పించుట [Housekeeping & Security]	రూ.1,00,000/-
8	స్టేషనరీ ఐటంల సరఫరా	రూ.50,000/-
9	జపాలి హనుమాన్ మందిరంలో ప్రసాదం తయారీకి ఆవు నెయ్యి సరఫరా	రూ.50,000/-
10	జపాలి హనుమాన్ మందిరంలో ప్రసాదం తయారీకి కావలసిన సమగ్రముల సరఫరా	రూ.50,000/-

1. బహిరంగ వేలం నందు హిందువులు మాత్రమే పాల్గొనుటకు అర్హులు.
2. ప్రథమ ధరావత్తు ను 3 వ కాలం లో చెప్పిన మొత్తం ను డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా [శ్రీ స్వామి హాథీ రాంజీ మఠం, తిరుపతి పేరున] చెల్లించిన వారు మాత్రం బహిరంగ వేలంలో పాల్గొనుటకు అర్హులు.
3. బహిరంగ వేలం లో హెచ్చు పాట దారుసిగా నిలిచిన వారు ఒక సంవత్సర కాల అద్దెను అడ్వాన్స్ గా బహిరంగ వేలం ముగిసిన ఐదు రోజులలో చెల్లించవలెను.
4. నిర్ణయించబడిన ధర (upset price) నుండి బహిరంగ వేలం పాట ప్రారంభించ బడును.
5. టెండరు షెడ్యూలు ధర రు. 1,000/- చెల్లించి షెడ్యూల్ ను పొందవచ్చును.

ఇతర వివరములకు గాను కార్యాలయం పనివేళల యందు నేరుగా గాని, మొబైలు నం. 7032070215 ద్వారా తెలుసుకొన వచ్చును.

కె.రమేష్‌నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, శ్రీ స్వామి హాథీ రాంజీ మఠం, తిరుపతి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

టి కె స్ట్రీట్ శాఖ
ఇంటి నెం.8-3-310, కొత్త వీధి, టి.కె.స్ట్రీట్, తిరుపతి

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI ACT, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

డిమాండ్ నోటీసు

1. ఋణగ్రహీతలు : శ్రీమతి ఆర్.మునెమ్మ, భర్త : శ్రీ ఆర్.నాదముని రెడ్డి, డి.నెం.13-2-236బి, చిన్నకాపు వీధి, తిరుపతి-517501
1(బి). ఆర్.వెంకట మునిరెడ్డి, తండ్రి : శ్రీ ఆర్.నాదముని రెడ్డి, డి.నెం.13-2-236, చిన్నకాపు వీధి, తిరుపతి-517501
సహ-ఋణదారు : శ్రీ పి.నాగ మోహన్ రెడ్డి, తండ్రి : శ్రీ పి.సుబ్బరామి రెడ్డి, డి.నెం.2-73-2, పుల్లారెడ్డి కండ్రిగ, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా -517644

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13 (2) క్రింద నోటీసు తేది 07-02-2024 న అధీకృత అధికారి టి.కె. స్ట్రీట్ బ్రాంచ్ (26781) వారి నుండి మీరు చివరిగా తెలిపిన [illegible]

06-02-2024 న మీరు పొందిన ఋణ సౌకర్యాలు /అప్పులను మొండి బకాయిలు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినది. [illegible]

06-02-2024 నాటికి బకాయి ఉన్న మొత్తంలో క్రెడిట్ సౌకర్యాలు పొందబడ్డాయి, మొత్తం రూ. 15,69,913.41 పై. [illegible]

సెక్యూర్డ్ ఆస్తి వివరములు : తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్, వార్డు నెం.14, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, చిన్న కాపు వీధి, డి.నెం.13-2-236, టౌన్ సర్వే నెం.4028 లో 672 చ.అ.లు [illegible]
హద్దులు : తూర్పు : చిన్న సెల. పడమర : ఆర్.మునిసుబ్బారెడ్డి గారి ఇల్లు. ఉత్తరం : పి.మునిరామిరెడ్డి గారి ఇల్లు. దక్షిణం : రోడ్డు.

[illegible] రూ.15,69,913.41 పై. [illegible]

తేది : 07-02-2024
ప్రదేశం : తిరుపతి
సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

- MuraliCars:I20-13,11,Swift-13,11,10, 09, DIZAIR-10,Vista-12,11,10, EECO-12,11, ALTO-08,Boloro-12,IndigoCS-09,08, Maruti 800-08,05. 0877-2239079, 9849244563.
- Jeep Bolero SLX 2WD 7STR, Dec/ 2009, Engine Good Shape Highest Bidder, Test Drive 4th & 5th March 2024, at DLR Hospital, Yerpedu, 9989854519.

Education

- అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835.

DIRECT FINAL YEAR

- Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629
- Direct Final Year : BA/ B.Com/ B.Sc/ BBA / BCA / Diploma / B.Tech / M.Tech / MBA / MCA / MA / M.Sc. Contact: 99481 59688, 86880 12330.

Real Estate

FLATS FOR SALE

- Radhe Shyam Residency Flat No.124, 3 BHK, North Facing, 1st Floor, Karakambadi Road, Tirupati, Cell: 94419 80827.
- తిరుపతిలక్ష్మీపురంసర్కిల్‌వెనుకనారాయణపురములోఅన్నివసతులతోకూడిన3BHK,5thఫ్లోర్‌తూర్పుముఖం1840&2BHK,1524,E.Face(సెకండ్‌సేల్స్)4th&5thఫ్లోర్‌ఫ్లాట్స్అమ్మబడును.9849595987.
- Ready to Occupy 3 BHK Fully Furnished Luxurious Apartment Flat for Sale with affordable price at Mangalam Road, Opp.D.Mart, Tirupati. 63022 11738.
- రెహన్స్‌రెసిడెన్సీ, Opp.శ్రీ చైతన్యకాలేజ్, పాడిపేట,తిరుపతిరూరల్2BHK,1250Sqft(న్యూ కన్‌స్ట్రక్షన్,Ready to Occupy)తూ/ప ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. 9849458804, 8919950865.
- 1.5 K.M From Tirupati Bus Stand New 3 BHK E/F 1675 Sft 1st and 4th Flr. Rs. 4000/- Sft Postal Colony, Renigunta Road, Tirupati, 9346239797, 8142945805.
- క్షత్రియ నగర్, ఓటేరు దగ్గర, వి.మార్ట్ సూపర్ బజార్ వెనుక, తిరుపతిలో ఈస్ట్ ఫేసింగ్, 1180 Sqft, G+5, 100% వాస్తు గల 10 ఫ్లాట్స్ అమ్మబడును. 6304268606, 9652637699.
- తిరుపతి, పోస్టల్‌కాలనీ 5వ లైన్‌లో జై రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో 3వ ఫ్లోర్లో తూర్పు ముఖం గల 1860 Sft, 3 BHK, 4 Balcony లతో ఫ్లాట్ అమ్మకానికి కలదు. (Ready to Occupy), Contact: 98496 48496.
- ఈస్ట్&నార్త్ Face 2 BHK Flats, శ్రీనివాసపురం పార్క్ ప్రక్కన, తిరుపతి New Construction with Quality మెటీరియల్ & Good వాటర్ & వెంటిలేషన్ 5th Slab going. 9949866778.
- తిరుపతి రేణుగుంట రోడ్ నారాయణాద్రి హాస్పిటల్ ఎదురుగా SVR అపార్ట్‌మెంట్ నందు Flats అమ్మకంనకు ఉన్నవి. లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 94417 97690

HOUSE FOR SALE

- పెరుమాళ్ళపల్లి నందు 16x45 ఉత్తర రోడ్డు కల్గిన ఇల్లు అమ్మకానికి కలదు. 45 to 50 లక్షల లోపు ఇల్లు కొనేవారికి బ్యాంక్ Lone అవకాశం కలదు. 90520 99949.

LAND FOR SALE

- కలవగుంట గ్రామం చెరువు వద్ద 4 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు. ఫామ్ హౌస్‌కు, గార్డెన్స్‌కు అనుకూలమైనది. సంప్ర: 9866958726.

PLOTS FOR SALE

- చిత్తూరు, సంతపేట, LIC కాలనీలో 3000 చ॥అ॥ దక్షిణ ముఖం ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్రదించండి సెల్: 94403 71175.
- 450 ఎకరాల తిరుమల తిరుపతి దేవస్థాన ఉద్యోగుల ఇళ్ళ స్థలాల పక్కన ఆయోధ్య టౌన్ షిప్‌లో, తిరుపతి IIT దగ్గర ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. డైరెక్ట్ ఓనర్. 9502774175, 7995992114.
- తిరుపతి రేణిగుంట రోడ్డు హీరో హోండా మాస్టర్ ప్లాన్ రోడ్డు సమీపంలో సెమీ కమర్షియల్ 30 అం.ల నార్త్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 8143111079.
- హైవే వాణిజ్య ప్లాట్లు అమ్మకమునకు కలవు. తిరుపతిలో వకుళ మాతగుడి దగ్గరలో NH 75 అనుకొని 130 అం. కమర్షియల్ ప్లాటు అమ్మకమునకు కలదు. వి.ఎస్.రెడ్డి. 7013287315.
- మా వద్ద తుడాApproved Open Plots& Farm Lands in అప్పలాయగుంటగుడి దగ్గరగా తక్కువ ధరలకే అందిస్తున్నాము.Free Site Visit Call Us:9396229505.
- నెల్లూరు సిటీ బుజబుజ నెల్లూరు ప్రశాంతి లేఅవుట్‌లో ప్లాట్లు, మరియు వెంకటాచలంలో కమర్షియల్ ప్రాపర్టీ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్ : 94924 85627.

TOLET

- 1800 Sft for Guest House or Service Apartment 3 Bedroom Apartment independent 3rd floor with lift near Balaji bus stand at NGO Colony, Alipiri Road,TPT. 9866524922
- రేణిగుంట రోడ్డులోని కాటన్ మిల్ దగ్గర రాయల్ ఇన్ఫీల్డ్ ప్రక్కన 1st ఫ్లోర్ 2600Sqft ను బ్యాంక్స్‌కు గాని ఏదైన కమర్షియల్ పర్పస్‌కు బాడుగకు ఇవ్వబడును.9441044164.
- Tirupati, Near RTC Bus Stand , Chintalachenu 1500 Sqft Ready to use Furnished Office & 750 Sqft Open Space Office. 9703995005, 9866999044.
- తిరుపతి రెడ్డి & రెడ్డి కాలనీలో Ground Floor 1400 Sft Commercial Space & 2nd Floor 2 BHK House బాడుగకు కలదు. 78933 04740.

WANTED

- Wanted 4 Bed Room Villa/ Individual House for Rent Purpose in Tirupati area for a Business Family. Contact Cell: 99485 47333.

Services

FOR SALE

- తిరుపతి హోటల్ వంట సామాగ్రి స్టావ్‌లు, వంట పాత్రలు, ఫర్నీచర్ అమ్మబడును. సంప్రదించండి సెల్: 99896 70707.

BUSINESS SERVICE

BUSINESS OFFER

- ఇంటివద్దనుండే రోజుకు 2గం.లు పనిచేసి అధిక ఫుఆదాయాన్నిసంపాదించుకోవచ్చు(పార్ట్/ఫుల్ టైం)విద్యార్థులు,గృహిణులు,ఏజెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు,వ్యాపారస్తులు,అందరూఅర్హులే.7396411356.
- రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ఫ్రాంచైజ్ కొరకు మా వద్ద 4 బ్రాండ్లు ఉన్నాయి. వివరాలకై సంప్రదించండి: 8328433913.

TOURS & TRAVELS

- అమర్‌నాథ్, జమ్ము, కాట్రా రైలు యాత్ర 3.7.24 తేది, 11రో. టికెట్ : 18500/-. అదనంగా 5శక్తిపీఠాలు. అమృతసర్, కురుక్షేత్రం. 5రో॥ టికెట్.9000/-.కె.వాసు.నెల్లూరు.94913 40504.

Wanted

- శ్రీ వెంకటసాయి హాస్పిటల్, చిత్తూరు: నర్సులు (ICUఅనుభవం)ల్యాబ్‌టెక్నీషియన్,ఫార్మసిస్ట్, ఎక్స్‌రే టెక్నీషియన్, OTటెక్నీషియన్,ఆయాలు, అటెండర్స్,రిసెప్షనిస్ట్.9440273800,9603113003.
- Wanted Pre-Primary & Primary Teachers (for all Subjects) with good Communication Skills and Minimum 3yrs Experience. Interested Candidates may send your Resume to 8106407966.
- శ్రీకాళహస్తి ఫ్రైడ్ రైస్ సెంటర్ నందు పనిచేయుటకు ఫ్రైడ్ రైస్, చైనీస్ ఐటమ్స్, దమ్ బిర్యాని చేయుటకు మాస్టర్ కావలెను. సంప్ర: 9398833920.
- తిరుపతిలో ప్రముఖ చెదల నివారణ సంస్థ నందు పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. జీ: 12,000-15,000 తిరుపతి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. 9701340608.
- Wanted PRO's for a reputed School in Tirupathi, Sal: 10,000 - 15,000, Interested Candidates may send your Resume to 8106407966.
- AsprineMinds :Job Vacancy in Computers, and English Eligibility, B.Tech, M.Sc, M.A. Contact Cell: 9590143001.
- తిరుమల టయోటా కార్ డీలర్, చిత్తూరులో పనిచేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్-1, టెక్నీషియన్స్-2, టింకర్-1, హెల్పర్స్-2 అర్జెంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి కల్పించబడును.8008100099, 7207770437.
- తిరుపతి ప్రముఖ మ్యాట్రిమోని నందు పనిచేయుటకు అనుభవం కల్గిన మహిళలు కావలెను. జీ.12,000 - 15,000, Data Entry & Service కావలెను. 93921 86622, 9866777810.
- చిత్తూరు నందు 70 సంవత్సరాల మహిళకు వంటపని ఇంటిపని చేసి తోడుగా ఉండు 40 సంవత్సరాల పైబడిన మహిళ కావలెను. ఉచిత భోజనం, వసతితో తగిన జీతం ఇవ్వబడును. సంప్ర. 9032379045, 7013776858
- తిరుపతిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Junior Accountent, Marketing మేనేజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, Tele Callers, డాక్యుమెంట్ రైటర్స్ కావలెను. 9741163131, 9676329627.
- ప్రముఖ గ్యాస్ కంపెనీ (తిరుపతి మంగళం రోడ్) నందు పనిచేయుటకు డ్రైవర్, హెల్పర్ కావలెను. సంప్రదించండి సెల్: 93942 40010, 99893 05352.
- తిరుపతిలో మా ఇంటి వద్దనే ఉంటూ ఇంటి పని వంట పని చేయ్యడానికి ఆడ మనిషి కావలెను. వయస్సు 40 లోపు, జీ: 10,000, రూం+భోజనం ఫ్రీ. 8310990671.
- Wanted Lady Tele Callers for Office Purpose, S:14,000+ Incentives, Q:Degree or B.Tech, Beside D-Mart, AIR Bypass Road, Tirupati, 9502992367.
- రమణ విలాస్, రేణిగుంట నందు పనిచేయుటకు వెయిటర్స్, సెక్యూరిటీ, రూం బాయ్స్, మేనేజర్ కావలెను. సంప్రదించండి సెల్: 8639258775.
- తిరుపతి, లీలామహల్ దగ్గర ఆక్షర ఎడ్యుకేషనల్ సర్వీస్ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. Exp: 0-3yrs, Qlf: Degree, MBA/ B.Tech Salary : 10k-15k. Cell:99666 63038.
- హైదరాబాద్‌లో తూప్రాన్‌పేట్, గ్రీన్ సిటీలో తొర్రూర్, కోహెడ, జనచైతన్యలో హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 9849688626 / 9848099912.
- కృష్ణకృపా కాప్ VIP ఇంట్లో పెద్దవాళ్ళను చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 8017512135.
- WANTED Trainer's / Faculty for Training Institute C, C++, Java, Devops, AWS, Python Cyber Security, Networking Essential, Salesforce Testing, Power BI, Ethical Hacking @ Tirupati Part Time, Full Time for Online Training 9059038921
- A స్టోర్ బట్టల షాపు, తిరుపతి నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ మరియు స్టోర్ ఇంచార్జ్ కావలెను. జీతం:10 to 18వేలు. 9000071703.
- తిరుపతి శివజ్యోతి నగర్‌లో ఒక పెద్దాయనను చూసుకొనుటకు ఒక మగ మనిషి కావలెను. సంప్రదించండి సెల్: 88971 39045.
- గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవర్ మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు 8106719134 / 9346928964
- Wanted Sales Executives, Spare Parts Incharge, Interested Candidates can walk in Sri Durga Motors, Renigunta Road, Tirupathi. Cell:9700663181
- VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు సర్టిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడకి కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. 91608 35559, 98850 25559
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18K. ఫోన్ 9160800024 / 9840400073.
- Wanted Medical Representative, Company: LIVOLYF Products, DIVISION: Pediatrics, Qly: Degree/MBA, Experience: Fresher/Experience, Sal: 15,000/-, CONTACT: 9908313009.
- ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15-25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సాప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463.
- శ్రీవిద్యాలక్ష్మీEdu.Services, తిరుపతి ఆఫీస్‌లో పని చేయుటకు అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. Qlf: Any Degree / MBA. Salary : 10k+Inc.Cont: 90149 45566, 80193 39777.
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573888520,89197 39684.
- తిరుపతిలో ప్రముఖ Hardware Shop నందు పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. సంప్రదించండి సెల్: 87123 59777.
- తిరుపతిలో పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంపు బాయ్స్ & గర్ల్స్, ఎయిర్ బాయ్, స్వీపర్ కావలెను. సంప్రదించండి సెల్: 7997227259.
- అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం. 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ఫోన్. 9966568882, 9963489661
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్. 9391038931, 9246585901.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వండి. మా పాఠకులను కోరేది ఏమనగా, ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు సాక్షి స్పోర్ట్స్

సాక్షి హెల్త్‌కేర్

CARDIOLOGY

- డా॥పి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజీ),ప్రముఖ గుండెవైద్యనిపుణులు,సంపూర్ణ గుండె చికిత్స,2Dఎకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్,ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటి స్పెషల్ కేర్ సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం, గుండెకు సంబంధం చిన ఏ సమస్యకైనా సంప్ర.వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-206 /ఎ3/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి.9490109100,0877-2258183

CHEST PHYSICIAN

- డా॥గండికోట గురుప్రసాద్, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసవు,న్యూమోనియా,టి.బి,చూడబడును.సంప్ర.శ్రీనస్పైహాస్పిటల్,(రిలయన్స్ ఫుట్ ప్రింట్ ప్రక్కన) K.T. రోడ్డు, తిరుపతి,8099937393, 8099937392.
- డా॥పి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజగన్నాథ్‌లక్ష్మీ&చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు.ఆస్మా,ఆయాసం,దెమ్మ,దగ్గు,TB,కోవిడ్‌సమస్యలకుసంప్రదించండి,తిరుపతి, 9441174811.
- డా॥ఎస్.సుబ్బారావు,MD(చెస్ట్)ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర సేవలు, రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.Vఆర్ట్స్ & చెస్ట్‌హాస్పిటల్.DBRరోడ్డు,1వక్రైస్ట్‌క్రాస్,నారాయణ కాలేజ్ వెనుక,TPT, 0877-2254208, 7416110259.

DIABETOLOGIST

- Reva Diabetes Clinic, Best Diabetes Physician in Tirupati,Dr.Rekha Kattula, MBBS, DFM(RCGP,UK),F.Diab(M.Sc Diabetes, UK), 18-3-60/C4,KhadiColony, TPT, 6301632678.

DIAGNOSTIC CENTER

- మెడికేర్‌డయాగ్నోస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,థైరాయిడ్, లివర్,కిడ్నీ,జ్వరాలకు హార్మోన్స్, విటమిన్స్,రక్త,మూత్రపరీక్షలు,డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఎకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలందుపాయంకలదు. 9666138962

EYE CARE CENTRE

- డా.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph).డా. I.Thanusha M.S(Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Rd,TPT,కంటి వైద్యనిపుణులచే కంటిపరీక్షలు,ఆపరేషన్లు&జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్సచేయబడును.వీరు(మదురై),Bangalore,Hyd,చెన్నైలో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt.Empo's రీయింబర్స్‌మెంట్Insurance &(EHS)ఆరోగ్యశ్రీ 2280488,9849012366,Time:9.30A.M-9P.M.

NEUROLOGIST

- డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ,నడుము,కండరాలనొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీ, DBR హాస్పిటల్ వెనుక,కొర్లగుంట,తిరుపతి, 9494403825.
- డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060.
- శివ న్యూరో కేర్: మెదడు, వెన్నుముక & నరముల వైద్య నిపుణులు డా.సి.శివప్రసాద్, Consultant Neurologist, DM (Neurology) M.D (General Medicine), MBBS University Topper, Gold Medalist పక్షవాతం, మూర్ఛ/ ఫిట్స్, మెడ నొప్పి, నడుమునొప్పి, తిమ్మిర్లు, మంటలు, నరముల సమస్య, కండరముల జబ్బులు, తలతిరగడం, మతిమరుపు, నిద్రమన్యలు, సంపూర్ణ అవగాహనతో వ్యాధి నిర్ధారణ-ఆధునాతన చికిత్స మా ప్రత్యేకత. డో.నెం. 10-13-498,రెడ్డి&రెడ్డి కాలని,విజయ దయాగ్నస్టిక్ సెంటర్ వీధి, తిరుపతి. 8688663108.

RHEUMATOLOGY

- డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com